www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
సోమవారం | 06 | జూలై | 2026 | పేజీలు: 08

## మేలు జాతి పశువుల
# ఉత్పత్తి లక్ష్యం

**రూ.21 కోట్లతో పశు ఘనీకృత వీర్య నాలికల ఉత్పత్తి కేంద్రం**

**త్వరలో పూర్తి స్థాయిలో సేవలు ప్రారంభిస్తాం**

**రాష్ట్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిట శ్రీహరి**

**కరీంనగర్ తర్వాత రాష్ట్రంలో రెండో కేంద్రంగా కంసాన్‌పల్లి**

**ఏడాదికి 10 లక్షల మేలు జాతి పశువుల ఉత్పత్తికి కేంద్రం దోహదం**

**పాల ఉత్పత్తిలో తెలంగాణను ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం చర్యలు**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో కేంద్రాన్ని త్వరలోనే వాడుకలోకి తీసుకురానున్న ప్రభుత్వం**



షాద్‌నగర్,అక్షిత ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్ మండలం కంసాన్‌పల్లి గ్రామంలో నిర్మాణం పూర్తయిన పశువుల ఘనీకృత వీర్య నాలికల (ఫ్రోజన్ సీమెన్ స్ట్రా) ఉత్పత్తి కేంద్రాన్ని రూ.21 కోట్లతో పూర్తి స్థాయిలో ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాలాభివృద్ధి, క్రీడలు మరియు యువజన సేవల శాఖ మంత్రి వాకిట శ్రీహరి స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తో కలిసి మంత్రి ఫరూక్ నగర్ మండలం కంసాన్పల్లిలోని పశు వీర్య గణాభివృద్ధి కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు కేంద్రం నిర్మాణం, అందుబాటులో ఉన్న సదుపాయాలు, లక్ష్యాలు, భవిష్యత్ కార్యాచరణను మంత్రి, ఎమ్మెల్యేలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిట శ్రీహరి స్థానిక మీడియాతో మాట్లాడుతూ, కరీంనగర్ తర్వాత రాష్ట్రంలో ఇలాంటి పశు ఘనీకృత వీర్య నాలికల ఉత్పత్తి కేంద్రం కంసాన్‌పల్లిలోనే ఉందని తెలిపారు. ఈ కేంద్రం పూర్తి స్థాయిలో ప్రారంభమైతే మేలు జాతి పశువుల ఉత్పత్తి గణనీయంగా పెరిగి, రైతులకు అధిక పాల ఉత్పత్తి చేసే పశువులు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయినా ఉపయోగంలోకి రాని ఈ కేంద్రాన్ని రూ.21 కోట్లతో అన్ని హంగులతో సన్నద్ధం చేసి త్వరలోనే ప్రారంభించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. అవసరమైన సిబ్బంది నియామకం, మౌలిక వసతుల కల్పన, సాంకేతిక ఏర్పాట్లపై అధికారులు నివేదికలు ..మిగతా 2లో





# కోదాడలో కార్పోరేట్ వైద్యం

**నగరాలకు ధీటుగా కోదాడలో వాణి వైద్యశాల**

**నాణ్యమైన వైద్య సేవలతో వాణి వైద్యశాల పేరు తెచ్చుకోవాలి**

**కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

కోదాడ, అక్షిత ప్రతినిధి: పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తేవడం అభినందనీయం అని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం వాణి హాస్పిటల్‌లో చిన్నపిల్లల ..మిగతా 2లో

## సంపద కంటే
# ఆరోగ్యమే పెట్టుబడి

**నిత్య వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం**

**వ్యవసాయ బావిలో ఈత కొట్టిన మంత్రి జూపల్లి**



కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి : ఆరోగ్యమే మహా భాగ్యం అన్న నానుడిని ఆచరణలో చూపిస్తూ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఫిట్‌నెస్‌పై తనకున్న మక్కువను చాటుకున్నారు. ఆదివారం ఉదయం కొల్లాపూర్ శివారులోని తన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న బావిలో ఆయన గంటపాటు ..మిగతా 2లో



## పారదర్శకంగా
# సర్ ప్రక్షాళన

**కలెక్టర్ డా.సత్య శారద**

**బీఎల్‌వోలకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ వివరాల నమోదుకు బిఎల్ ఓలకు శిక్షణ**

వరంగల్, అక్షిత బ్యూరో: ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, నిష్పాక్షికంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బూత్ లెవల్ అధికారులకు ..మిగతా 2లో



# సంపద కంటే ఆరోగ్యమే పెట్టుబడి



**మొదటి పేజీ తరువాయి...**

ఈత కొట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మనిషి సంపాదించే సంపద కంటే ఆరోగ్యమే అతిపెద్ద పెట్టుబడి అని పేర్కొన్నారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో వ్యాయామాన్ని ఒక భాగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతిరోజూ కనీసం గంటపాటు యోగ, ధ్యానం, వాకింగ్, జాగింగ్, రన్నింగ్ లేదా స్విమ్మింగ్ వంటి శారీరక శ్రమతో కూడిన పనులు చేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆయన సూచించారు. వ్యాయామం కేవలం శరీర దారుఢ్యానికే కాకుండా, ఒత్తిడిని దూరం చేసి మానసిక ఉల్లాసాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన చెప్పారు. యువత నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఫిట్‌నెస్‌పై దృష్టి సారించినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. చురుకైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులకు దూరంగా ఉండవచ్చని, అందరూ ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించాలని ఆయన కోరారు.

# కోదాడలో కార్పోరేట్ వైద్యం



**మొదటి పేజీ తరువాయి...**

విభాగాం సేవలను వైద్యులు కంభంపాటి వంశీకృష్ణ నాగరపు ప్రణీత జాస్తి సుబ్బారావులతో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..దిన దినాభివృద్ధి చెందుతున్న కోదాడ పట్టణానికి వాణి హాస్పిటల్ ఎంతో ఉపయోగకరం అన్నారు. కోదాడ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండే విధం గా మెరుగైన వైద్య సేవలు అందించాలనీ ముఖ్యంగా నిరుపేద లకు తక్కువ ఫీజుతో వైద్యం అందించి మంచి పేరు సంపాదిం చుకోవాలని డాక్టర్లకు యాజమాన్యానికి సూచించారు. వైద్యులు వ్యాపార పరంగా కాకుండా సేవాభావంతో పనిచేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, రాబోయే రోజుల్లో వైద్యం అంటే కోదాడ గుర్తుకు వచ్చేలా పనిచేయాలని గుర్తు చేశారు. వాణి హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది సేవలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా కోదాడ ప్రాంతంలో ఉన్న ప్రజలు దూర ప్రాంతాలకు చిన్నపిల్లల వైద్యుల వద్దకు వెళ్లకుండా వాణి హాస్పిటల్ లోనే చూపించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో , కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి స్థానిక వార్డు కౌన్సిలర్ వాడపల్లి రంగమ్మ వెంకటేశ్వర్లు , జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు డాక్టర్ కంభంపాటి గురవయ్య డాక్టర్ ప్రమీల శ్రీపతి రెడ్డి, గట్ల కోటేశ్వరరావు పంది తిరుపతయ్య కోదాడ పట్టణంలో ఉన్న హాస్పటల్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# మేలు జాతి పశువుల ఉత్పత్తి లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**



సమర్పించిన వెంటనే కేంద్రాన్ని పూర్తి స్థాయిలో వాడుకలోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. మాంసం, పాల విక్రయాల్లో తెలంగాణ మంచి పురోగతి సాధిస్తున్నప్పటికీ, పాల ఉత్పత్తిలో మాత్రం ఇంకా వెనుకబడి ఉందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం దేశంలో పాల ఉత్పత్తిలో తెలంగాణ 13వ స్థానంలో ఉందని, ఈ పరిస్థితిని మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. కంసాన్‌పల్లి కేంద్రం అందులో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.

**రూ.21 కోట్లతో కేంద్రాన్ని త్వరలో ప్రారంభిస్తాం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, రూ. 21 కోట్లతో ఈ కేంద్రాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. అవసరమైన నిధులు, సిబ్బంది నియామకం, ఇతర ఏర్పాట్లపై అధికారులు ప్రభుత్వానికి నివేదిక అందించిన వెంటనే పనులు పూర్తి చేసి కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ఈ కేంద్రం ద్వారా ఏడాదికి సుమారు 10 లక్షల మేలు జాతి పశువుల ఉత్పత్తికి అవసరమైన ఘనీభవించిన వీర్య నాలికలు తయారు చేసే సామర్థ్యం ఏర్పడుతుందని, దీంతో రైతులకు అధిక పాల ఉత్పత్తి చేసే మేలు జాతి పశువులు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ గోపి, అదనపు సంచాలకులు డాక్టర్ సుబ్బారాయుడు, పశుగణాభివృద్ధి శాఖ కార్యనిర్వహణాధికారి, పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ సింగం చరణ్ కౌశిక్ యాదవ్, పీవీ నరసింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ జ్ఞానప్రకాశ్, కంసాన్‌పల్లి సర్పంచ్ గీత, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు, జిల్లా పశువైద్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్, సహాయ సంచాలకులు డాక్టర్ శ్రవణ్ కుమార్, ఈవో డాక్టర్ అరుణశ్రీ, స్థానిక సహాయ సంచాలకులు డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, ఆర్డీవో ఎన్.ఆర్. సరిత, ఎమ్మార్వో నాగయ్య, స్థానిక నాయకుడు నరేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు శివశంకర్ గౌడ్, ఇద్రీస్, స్థానిక పశువైద్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా సర్ ప్రక్షాళన

**మొదటి పేజీ తరువాయి...**

(బీఎల్‌వోలు) సూచించారు. ఆదివారం మూడు నియోజక వర్గాల బి ఎల్ ఓ లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఇందులో భాగంగా వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ లో వర్ధన్నపేట నియోజక వర్గం, వరంగల్ ఐ ఎం ఇ హాలులో తూర్పు నియోజక వర్గం, నర్సంపేట బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్ఐఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని అధికారులకు,

బిఎల్‌ఓలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ ఎన్యుమరేషన్ ఫారమ్స్ ఇంటింటికి పంపిణీ చేయడం జరిగిందని, ఇంకా మిగిలి ఉన్న ఫారాలను త్వరగా పంపిణీ చేయాలని,పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి సంబంధిత ఓటర్ కు రెండు ఫారంలు అందిస్తారని, అందించిన ఫారంలలో ఓటరు వివరాల నమోదుకు చేసే క్రమంలో కాలనీలోనీ విద్యావంతులు, యువతి యువకులు, రిటైర్డ్ ఉద్యోగస్తులు మరియు వివిధ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్‌లు ఎన్యుమరేషన్ ఫారమ్స్ నింపడంలో సహకరించినట్లయితే ఓటర్ జాబితా ఆన్లైన్ చేయడం సులభతరంగా పూర్తవుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఓటరు వివరాలు పూరించిన రెండు ఫారాలలో ఒక ఫారం ను బిఎల్ ఓ లకు అందించినట్లయితే అట్టి వివరాలను యాప్ లో ఎంటర్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

సర్వే నిర్వహించే సమయంలో ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని అన్నారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం స్వీకరించి, అవసరమైన ధ్రువీకరణ అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.



ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని, ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో జాగ్రత్తగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పని చేయాలని ఆదేశించారు. అవగాహన కార్యక్రమంలో ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణ, దరఖాస్తుల పరిశీలన, అవసరమైన పత్రాల ధ్రువీకరణ, ఆన్‌లైన్ నమోదు విధానం, ఫీల్డ్ స్థాయిలో అనుసరించాల్సిన విధివిధానాలపై అధికారులకు వివరించారు. బీఎల్‌వోలు సందేహాలను నివృత్తి చేస్తూ, ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవో సుమ , నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, వివిధ మండలాల తహసీల్దార్లు ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

# కాజీపేట రైల్వేస్టేషన్‌ను రైల్వే డివిజన్‌గా ప్రకటించాలి

### భూ నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

### రైల్వే బోర్డ్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేసిన రైల్వే జేపీసీ నాయకులు



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** కాజీపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరి ఆర్ఎంయూ తనిఖీ ,పనుల పురోగతిపై తెలుసుకోడానికి రైల్వే బోర్డు ఛైర్మెన్, సీఈఓ సతీష్ కుమార్ ఆదివారం కాజీపేట్ రైల్వేస్టేషన్ విచ్చేసినారు. ఈ సందర్భంగా తెలంగాణ రైల్వే జేఏసీ నాయకులు వినతిపత్రం సమర్పించడం జరిగింది, ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతు,కాజీపేట్ లో నిర్మాణానికి పూర్తి దశలో ఉన్నటువంటి రైల్వే కోచ్ ఫ్యాక్టరిలో ఉమ్మడి వరంగల్ జిల్లా వాస్తవ్యులు , కాజీపేట్ ఆర్ఎంయూలో భూములు కోల్పోయిన భూ నిర్వసితులు , అయోధ్యపురం గ్రామస్తులు ,రైల్వే లో అక్ట్



అప్రెంటిషిప్ పూర్తి చేసిన యువతీ యువకులతో పాటు కాజీపేట్ జంక్షన్ లోని రిటైర్డ్ రైల్వే ఉద్యోగుల పిల్లలకు ఉద్యోగావకాశలు కల్పించాలని జేఏసీ





నాయకులు వినతిపత్రంలో రైల్వే బోర్డు ఛైర్మెన్ కోరారు.

అదేవిదంగా గత నలభై సంవత్సరాలుగా కాజీపేట్ రైల్వే జంక్షన్ రైల్వే డివిజన్ గా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. దీనికి రైల్వే బోర్డు ఛైర్మెన్ స్పందిస్తూ,డివిజన్ గురించి ఆలోచిస్తామని కానీ ఉద్యోగ అవకాశాల విషయంలో రైల్వే నియమ నిబంధనలను అనుసరిస్తామని తెలియజేశారు.తెలంగాణ రైల్వే జేఏసీ సమర్పించిన వినతిపత్రం లోని ముఖ్యమైన రెండు అంశాలు న్యాయమైన కోరికలని ఈ రెండు కోరికలు కనుక రైల్వే శాఖ తీర్చకపోతే,రాబోయే రోజుల్లో తీవ్రస్థాయి ఉద్యమాలకు పునుకొంటామని పిలుపునిచ్చారు.

# బ్యాంక్ ఖాతాదారులకూ ప్రమాద బీమా వర్తింపజేయాలి

### సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** ఎస్‌బీఐ ఖాతాదారులైన సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు అమలులో ఉన్నట్లే యూనియన్ బ్యాంక్, ఇతర బ్యాంకుల్లో ఖాతాలు కలిగిన విశ్రాంత ఉద్యోగులకు కూడా రూ.50 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం కోరింది.మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. సింగరేణి వ్యాప్తంగా వేలాది మంది విశ్రాంత ఉద్యోగులు యూనియన్ బ్యాంక్, ఇతర బ్యాంకుల్లో ఖాతాలు కలిగి ఉన్నారని, వారికి కూడా ఎస్‌బీఐ ఖాతాదారులతో సమానంగా ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తే ప్రమాదవశాత్తు మరణించిన వారి





కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు.ఈ మేరకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, సింగరేణి సీఎండీ, యూనియన్ బ్యాంక్‌తో పాటు ఇతర బ్యాంకుల యాజమాన్యాలు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు ఏ. గంగయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, కార్యదర్శి పోతరాజుల చంద్రయ్యతో పాటు మునిశెట్టి ధర్మారావు, ఎం. రాంబాబు, ఎల్. లచ్చన్న, ఏ. రామన్న, చల్లా రాజిరెడ్డి, ఎల్. శంకర్‌రావు, పి. నారాయణ, గూడ శంకర్, శేషాంక్‌రావు, జి. బక్కయ్య, ఎం. రాజేశ్వర్‌రావు, ఎస్. భూమన్న తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద కుటుంబానికి రేకులు, ఐరన్ పైపులు అందజేసిన

# ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిది** మండలంలోని మైలారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గృహ నిర్మాణానికి అవసరమైన సహాయ సామగ్రిని అందజేశారు. ఇటీవల గ్రామ పర్యటన సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన కోలా పున్నం తన ఇంటి పైకప్పు నిర్మాణానికి రేకులు అందించాలని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డిను కోరారు. ఈ విజ్ఞప్తికి వెంటనే స్పందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి,



ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐదు రేకులు, ఐరన్ పైపులు అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సహాయ సామగ్రిని రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, వార్డు సభ్యులు గాడిపెల్లి రాములు, తాటికాయల కేతమ్మ, పార్టీ ముఖ్య నాయకులు గుడెల్లి వెంకటయ్య, సంధి దేవేందర్ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, పోతర్ల సమ్మయ్య, బాధ సంపత్ తదితరులు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తమ విజ్ఞప్తికి వెంటనే స్పందించి సహాయం అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీఎం నిర్లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ మూతపడింది

### : సీపీఐ



**మరిపెడ, అక్షిత బ్యూరో:** మరిపెడ మండల కేంద్రంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏపీఎం నిర్లక్ష్యం కారణంగా మూతపడిందని, వెంటనే తిరిగి ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సీపీఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో మహిళా సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీలు, స్వయం ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అయితే అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ ఆశయాలు దెబ్బతింటున్నాయని ఆయన విమర్శించారు. మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రస్తుతం మూతపడడం వల్ల మహిళలకు ఉపాధి అవకాశాలు కోల్పోవడంతో పాటు ప్రజలు కూడా సేవలకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే క్యాంటీన్‌ను పునఃప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, లేనిపక్షంలో అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ప్రభుత్వంపై ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్నతో పాటు లింగయ్య, రాములు, లచ్చు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెష్ చికెన్‌ని అందించి వినియోగదారుల మన్ననలు పొందాలి

### : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, జూలై 5:** డిమాండ్ ఉన్న వ్యాపారం చేస్తే వ్యాపార రంగంలో స్థిరంగా నిలబడి, మరో 10 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినవారు అవుతారని, చికెన్ కోసం వచ్చే వినియోగదారులకు నాణ్యమైన, ఫ్రెష్ చికెన్ ని అందించి వారి మన్ననలు పొందుతూ, వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం చిలకానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ1 చికెన్ సెంటర్ 3వ బ్రాంచ్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువ పారిశ్రామికవేత్తలు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కొత్త వ్యాపారాలను ప్రారంభించడం అభినందనీయమన్నారు. నాణ్యత, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందిస్తే వ్యాపారం మరింత అభివృద్ధి చెందుతుందని సూచించారు. ఏ1 చికెన్ సెంటర్ నిర్వాహకుడు సతీష్ యాదవ్ కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంస్థ మరిన్ని బ్రాంచ్‌లతో విస్తరించి విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలోఉప్పల్ నియోజకవర్గం, చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముధిరాజ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు.

## సమాజహితమే ఎమ్మార్పీఎస్ ఉద్యమతత్వం




**ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి**

**అత్యధిక జనాభా కలిగిన మాదిగలు విద్యా ,విజ్ఞానం, నైపుణ్యం ,సృజనాత్మకతలను ఆయుధాలుగా చేసుకొని అన్ని రంగాల్లో ఎదగాలి**

**ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ**

వనపర్తి అక్షిత ప్రతినిధి : సమాజహితమే ఎమ్మార్పీఎస్ ఉద్యమతత్వం, ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అత్యధిక జనాభా కలిగిన మాదిగలు విద్యా ,విజ్ఞానం, నైపుణ్యం ,సృజనాత్మకతలను ఆయుధాలుగా చేసుకొని అన్ని రంగాల్లో ఎదగాలని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో కర్రెమ్మ గుడి దగ్గర పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గో టూ విలేజ్ కార్యక్రమంలో భాగంగా వనపర్తి పట్టణంలోని మాదిగ కుల సంఘం వారితో సమావేశం ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణం కోసం స్థల సేకరణ ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశాన్ని వనపర్తి పట్టణం కర్రెమ్మ గుడి వద్దఎమ్ఆర్పిఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త, నాయకులు గంధం గట్టయ్య మాదిగ ఏర్పాటు చెయ్యడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఎం ఈ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ,ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ అవశ్యకతను వివరించడం జరిగిందని తెలిపారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు 30 ఏండ్లు పోరాటం చేసి వర్గీకరణ చట్టాన్ని సాధించుకోవడం జరిగిందని తెలిపారు. అటువంటి వర్గీకరణ ద్వారా వచ్చే ప్రతి అవకాశాన్ని మాదిగ విద్యార్థులు అందిపుచ్చుకొని ఉన్నత చదువులు, ఉద్యోగాలు పొందాలని విజ్ఞప్తి చెయ్యడం జరిగిందని తెలిపారు. అలాగే జూలై 7 నాడు ఎమ్ఆర్పిఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని వనపర్తి జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు అందులో భాగంగా నూతన జెండా గద్దె నిర్మాణం చేసుకొని ఎమ్ఆర్పిఎస్ జెండాను జూలై 7 న జెండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించుకోవాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ నాయకులు గంధం లక్ష్మయ్య , సుబ్రహ్మణ్యం, గంధం ఎల్లయ్య మాదిగ ఆకులోరా అంజి మాదిగ , ద్వారపోగు మద్దిలేటి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కంటైనర్ ఢీ మహిళ మృతి

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :మిర్యాలగూడ మండలం నార్కెట్పల్లి –అద్దంకి స్టేట్ హై వే బైపాస్ రోడ్డు నందిపాడు చౌరస్తా వద్ద ఆదివారం తెల్లవారుజామున మోటార్ సైకిల్ పై వెళ్తున్న దంపతులను కంటైనర్ ఢీ కొనడంతో భార్య అక్కడికక్కడే మరణించగా భర్త తీవ్రంగా గాయపడ్డాడు. మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంక్ తండ గ్రామపంచాయతీకి చెందిన ధనావత్ సక్రు అతని భార్య కమ్లి ఆకుకూరలు అమ్మడానికి మిర్యాలగూడ వెళుతుండగా కంటైనర్ ఢీకొట్టడం జరిగింది. భార్య చనిపోగా సక్రు సీరియస్ గా ఉన్నారు. వెంటనే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యంకై ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్యమందిస్తున్నారు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి ఎక్స్ గ్రేసియా అందించాలని కోరుతూ కమ్లి మృతదేహంతో తండా వాసులు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించగా ఇరు వైపులా రెండు కిలోమీటర్ల వాహనాలు నిలిచి పోయాయి. పోలీసులు వారిని నచ్చ జెప్పి ఆందోళన విరమింప జేశారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## పెద్దమారూర్ జమ్ములమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ



చిన్నంబావి, అక్షిత న్యూస్: చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన జమ్ములమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామ దేవతల పండుగలు గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. జమ్ములమ్మ అమ్మవారి కృపతో పెద్దమారూర్ గ్రామంతో పాటు మొత్తం నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాత జగ్గారి సుధాకర్ రెడ్డిని అభినందించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్ గౌడ్, కొల్లాపూర్ మండల అధ్యక్షుడు కేతూరి నారాయణ, సంపత్ కుమార్ గణేష్ రెడ్డి, సాయి ప్రణీత్ గౌడ్, డి.ఎన్. రాము, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో ఆలయం అభివృద్ధి చేసిన బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామపంచాయతీకి చెందిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం చుట్టూ మట్టితో కూడుకున్న దుమ్ము ధూళి రోడ్లను తన సొంత నిధులతో 40 లక్షలు సిసి రోడ్లు వేయించారు. అక్కడ వచ్చే భక్తులను ఇబ్బంది కలవకుండా మరుగుదొడ్లు కట్టించారు. ఎల్లకాలం గుడి అభివృద్ధికి తోడ్పడే వ్యక్తిని సీఎం రేవంత్ రెడ్డి సభకు ఆహ్వానించకపోవడం. 2006లో జడ్పిటిసి పోటీ చేసినప్పుడు అప్పుడు నేను సర్పంచ్ గా ఉన్నాను ఆయన గెలుపు కోసమే రాత్రి పగలు తేడా లేకుండా ఎంతో కష్టపడ్డాము. జెడ్పిటిసి గెలిపించుకున్నాము. సీఎం రేవంత్ రెడ్డి ఆయన గుర్తించకపోవడం. మేము చేసిన మేలు సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటికీ మర్చిపోకూడదని ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి తెలిపారు

## సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేకంగా బీజేపీ ధర్నా

**సీఎం, ఎమ్మెల్యే దిష్టిబొమ్మల దహనాన్ని అడ్డుకున్న పోలీసులు**



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తూర్‌లో భారీ ధర్నా నిర్వహించారు. కొత్తూర్ మండల బీజేపీ అధ్యక్షుడు అత్తాపురం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, బీజేపీ రంగారెడ్డి జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు మోహన్ సింగ్ నాయక్ లు పాల్గొన్నారు.ధర్నా అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, వైఖరిని నిరసిస్తూ సీఎం, ఎమ్మెల్యే దిష్టిబొమ్మలను దహనం చేసేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రయత్నించారు. అయితే పోలీసులు జోక్యం చేసుకుని దిష్టిబొమ్మల దహన కార్యక్రమాన్ని అడ్డుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను కొనసాగించారు.

ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం, పర్యావరణానికి తీవ్ర ముప్పు కలిగించే విధంగా సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డును ఏర్పాటు చేయడం సమంజసం కాదన్నారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను గౌరవించి ప్రభుత్వం వెంటనే డంపింగ్ యార్డు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు మోహన్ సింగ్ నాయక్, సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, బావండ్ల మాణిక్యం, సుధాకర్ అప్ప, మండల ప్రధాన కార్యదర్శి వన్నం శ్రీనివాస్, శ్రీధర్ ఆచారి, బీజేపీ షాద్‌నగర్ టౌన్ ఉపాధ్యక్షుడు అల్లం అనిల్ గౌడ్, పవన్ కుమార్ రెడ్డి, వన్నం జంగయ్య, కొండల ఆచారి, నరసింహ, గోవర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వన్నం యాదయ్య, వన్నం ప్రభాకర్, వన్నం రామ్, పాముల మురళి, మధు, బి. సురేష్, జి. శివ, బడుక శేఖర్, పిపల చిన్నా, జి. సత్యం, కే. నరేష్, బి. శివ, మోహన్, నరేష్, వడ్డే మల్లేష్, గూని మహేష్, గూని నవీన్ తదితర నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లా బీడు భూములకు సాగునీటిని అందించాలి

**లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పనులు చేపట్టి వెంటనే పూర్తి చేయాలి.!**

**పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ చైర్మెన్ మిద్దెల సత్యనారాయణ.!**

**షాద్ నగర్ లో విస్తృత రౌండ్ టేబుల్ సమావేశం కరపత్రం విడుదల.!**



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లాలోని బీడు భూముల సాగునీటి సమస్యకు పరిష్కారం చూపించాలని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని దాంట్లో భాగమైన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కాలువ పంప్ హౌస్ పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ డిమాండ్ చేసింది ఈనెల 19వ తేదీన మహబూబ్నగర్ జిల్లాలో జరిగే విస్తృత రౌండ్ టేబుల్ సమావేశానికి షాద్ నగర్ నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న ప్రజా సంఘాల నాయకులు రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని విస్తృత స్థాయి రౌండ్ టేబుల్ సమావేశానికి సంబంధించిన కరపత్రాలను షాద్ నగర్ పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆవిష్కరించారు ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి కాకపోవడంతో ఈ ప్రాంత రైతాంగం అంతా గ్రామీణ ప్రాంతాలను వదిలి దూర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని భవిష్యత్తులో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకపోతే నీటి కరువు సమస్య ఏర్పడే ప్రమాదం ఉందని వెంటనే ప్రభుత్వం స్పందించి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో షాద్ నగర్ పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ చైర్మెన్ మిద్దెల సత్యనారాయణ కన్వీనర్ టీజే .శ్రీనివాస్ జేఏసీ నేతలు అర్జునప్ప, బిజిలి సత్యం, తిరుమలయ్య, గొర్ల రాము, రవికుమార్ ,మందారం నరసింహులు, శ్రీకాంత్, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు..

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక




# బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

### తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్

### వ్యవస్థాపక అధ్యక్షులు కట్కూరి మల్లేష్ డిమాండ్ చేశారు...

**వికారాబాద్: అక్షిత బ్యూరో,** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం ద్వారా పేద ఎస్సీ విద్యార్థులకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య అందించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు నిర్వీర్యం చేస్తున్నాయని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం పథకం కింద ప్రవేశం పొందిన విద్యార్థులకు ఉచితంగా అందించాల్సిన పాఠ్యపుస్తకాలను ఇవ్వకుండా, తల్లిదండ్రులతో వేల రూపాయల విలువైన పుస్తకాలు కొనుగోలు చేయించడం అత్యంత దురదృష్టకరమని అసోసియేషన్ పేర్కొంది. ఇది ప్రభుత్వ సంక్షేమ పథకం ఉద్దేశ్యానికి విరుద్ధమే కాకుండా పేద విద్యార్థుల విద్యా హక్కులను కాలరాయడమేనని ఆవేదన వ్యక్తం చేసింది.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసి, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. అలాగే జిల్లాలోని అన్ని అర్హత కలిగిన ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను తప్పనిసరిగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకంలో నమోదు చేయించి, పేద విద్యార్థులకు తగిన సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరింది.అదేవిధంగా జిల్లా కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారులు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి,



పథకం అమలులో లోపాలు ఉన్న పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. పేద విద్యార్థులను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వివక్షకు గురిచేసే, అదనపు ఫీజులు లేదా పుస్తకాల పేరుతో అక్రమ వసూళ్లు చేసే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది.ప్రభుత్వం విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేసి, పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, విద్యా సామగ్రి, ఇతర అవసరమైన సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందేలా చూడాలని విజ్ఞప్తి చేసింది.తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ ప్రధాన డిమాండ్లు:పథకం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు వెంటనే అందించాలి.

జిల్లాలోని అన్ని అర్హత కలిగిన ప్రైవేట్ పాఠశాలలను పథకంలో తప్పనిసరిగా చేర్చాలి.

అక్రమ వసూళ్లపై ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేయాలినిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులు, ఎస్సీ అభివృద్ధి అధికారులు పథకం అమలును నిరంతరం పర్యవేక్షించాలి అపెండింగ్ నిధులను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు అన్ని విద్యా సౌకర్యాలు కల్పించాలి.ప్రభుత్వం తక్షణమే స్పందించి

ఈ సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రజాసంఘాలతో కలిసి భారీ ఉద్యమానికి శ్రీకారం చుడతామని, అవసరమైతే జిల్లా కలెక్టరేట్ల ముట్టడి, అనంతరం సచివాలయం ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ హెచ్చరించింది.జై భీమ్!కట్కూరి మల్లేష్ వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్

## జీలుగు పల్లి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగీనేని శ్రీనివాస్ రావు

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి** లింగాల మండలం జీలుగు పల్లి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న.రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగీనేని శ్రీనివాస్ రావు అచ్చంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ కార్యక్రమానికి నేరుగా రాలేకపోయినప్పటికీ, వారి ఆదేశాల మేరకు నేను ఇక్కడికి రావడం జరిగింది..రూపాయి ఖర్చు లేకుండా పేదవాడికి సొంతింటి కల నిజం కావాలన్నదే మన ప్రభుత్వ ఆశయం, మన వంశీకృష్ణ తపన.





మన ఎమ్మెల్యే కేవలం ఎన్నికలప్పుడే కనిపించే నాయకుడు కాదు. ఆయన నిరంతరం ప్రజల్లో మమేకమై ఉండే ప్రజా మనిషి. నియోజకవర్గంలో ఏ గ్రామంలో ఏ చిన్న సమస్య ఉన్నా, ఎవరికి ఏ కష్టం వచ్చినా తనే స్వయంగా వచ్చి అండగా నిలబడతారు.ప్రజల బాధలను తన బాధలుగా భావించి వాటి పరిష్కారానికి కృషి చేస్తారు. అలాగే మీ ఇంట్లో జరిగే ఇలాంటి శుభకార్యాలను చూసి, మీ సంతోషాల్లో భాగం పంచుకోవడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారు.ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుంది.రాబోయే రోజుల్లో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయి.ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ నాయకత్వంలో మన అచ్చంపేట నియోజకవర్గాన్ని, లింగాల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు నారాయణ గౌడ్, నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ నాగేశ్వరరావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చెంచేటి శివ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను ఎలక్షన్ కమిషన్ నిర్ణయించిన గడువులోపు ఇవ్వాలి

### ఆర్డీవో సుబ్రహ్మణ్యం



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను ఎలక్షన్ కమిషన్ నిర్ణయించిన గడువు జూలై 24 లోపు బి.ఎల్.ఓ యాప్ లో నమోదు చేయాలని ఓటర్ల నమోదు అధికారి, ఆర్డీఓ సుబ్రమణ్యం బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. ఆదివారం వనపర్తి మున్సిపాలిటి పరిదిలోని గాంధినగర్, హరిజన్ వాడ, నాగవరంలో గల పోలింగ్ స్టేషన్ సంఖ్య 120,122,123,160, 170 లలో పర్యటించి ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. బూత్ లెవల్ అధికారులు, పర్యవేక్షకులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బూత్ స్థాయి అధికారులు బూత్ లెవల్ పర్యవేక్షకులు గణన ఫారం ఓటర్లు కు పంపిణి గణన ఫారం పూరించే విధానము పరిశీలించి బూత్ స్థాయి అధికారులకు, పర్యవేక్షకులకు పలు సూచనలు చేసారు, ఓటర్ చేత ఎన్యూమరేషన్ ఫారం తప్పులు లేకుండా పూరించి అట్టి ఫారం ను ఎలక్షన్ కమిషన్ నిర్ణయించిన గడువు లోపల బి.ఎల్. ఒ యాప్ లో నమోదు చేయాలని ఆదేశించారు. అదే విదముగా ఓటర్ల తో మాట్లాడి ఫారం నింపడంలో వస్తున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పూరించిన ఫారం ను ఖచ్చితంగా తిరిగి బూత్ లెవల్ ఆఫీసర్లకు ఇవ్వాలని లేనిపక్షంలో ఓటరు జాబితాలో పేరు నమోదు కాదని అవగాహన కల్పించారు. బూత్ లెవల్ అధికారులు, ఏజెంట్లు, తదితరులు ఆర్డీఓ వెంట ఉన్నారు.

## సాహితీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

### రక్తదాన శిబిరం విజయవంతం



**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** సంగారెడ్డిలోని సాహితీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత న్యూరో, ఆర్థో, డయాబెటిక్ మెగా హెల్త్ క్యాంప్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సాహితి రాము మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో పక్షవాతం, వెన్ను--మెడ నొప్పులు, ఫిట్స్, తలనొప్పి, కీళ్ల సమస్యలు, మధుమేహం తదితర వ్యాధులకు సంబంధించి నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి, ఉచిత వైద్య సలహాలు అందించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగిన ఈ మెగా హెల్త్ క్యాంప్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అదే సందర్భంగా సాహితి రాము జన్మదినం పురస్కరించుకుని నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 100 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాతలను అభినందిస్తూ, సమాజ సేవలో భాగంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ సాహితి రాము ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## పదవీవిరమణ, పట్టుశారీ కార్యక్రమాలలో పాల్గొన్న చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**చిన్నంబావి, అక్షిత న్యూస్:** చిన్నంబావి మండలం కాలూరు గ్రామానికి చెందిన చంద్రారెడ్డి ఎస్ ఐ (సబ్ ఇన్స్పెక్టర్ సబ్ ఆఫ్ పోలీస్) గా కొల్లాపూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తు నేడు పదవి విరమణ పొందుతున్న వారి ఆహ్వానం మేరకు నేడు కొత్తకోట పట్టణంలోని ఆనంద్ కన్వెన్షన్ హాలులో జరిగిన వారి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొప్పునూర్ గ్రామంలో ఎద్దుల మంజుల రాజవర్ధన్ రెడ్డి దంపతుల ఆహ్వానం మేరకు వారి ఇంటి దగ్గర జరిగిన వారి కూతురు మనోజ్ఞ పుట్టుశారీ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెబ్బేటి రామచంద్రారెడ్డి చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగ బిచుపల్లి యాదవ్ రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షుడు పెబ్బేటి తేజారెడ్డి కొప్పునూరు సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న సింగిల్ విండో మాజీ డైరెక్టర్ ఉలుపాల పక్కిరెడ్డి కొప్పునూరు గ్రామ ఉపసర్పంచ్ సుదర్శన్ రెడ్డి కేశిరెడ్డి పెద్ద చిన్నారెడ్డి తిప్పిరెడ్డి పుల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

## గంగారాం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న చింత సాయినాథ్



**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం గంగారాం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలు జూలై 3 నుంచి 5వ తేదీ వరకు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ఆధ్యాత్మిక, వైదిక కార్యక్రమాలు, గణపతి పూజ, హోమాలు, యాగాలు, ప్రతిష్ఠాపన మహోత్సవం, మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ పుణ్య కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు చింత సాయినాథ్ కు ఘన స్వాగతం పలికి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం చింత సాయినాథ్ ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొని, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో ఉండాలని శ్రీ ఆంజనేయ స్వామిని ప్రార్థించారు. గ్రామంలో ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం, ఐక్యత పెంపొందించడంలో ఆలయాల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింత సాయినాథ్ గారితో పాటు విట్టల్, గోవర్ధన్ రెడ్డి, అంజిరెడ్డి, శివరాజ్ గౌడ్, శేఖర్, నరసింహారెడ్డి, సద్దాం, రాజు, నాగేంద్రి, వినోద్, గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, చంద్రయ్య, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# సిద్ధాంత అవగాహనతోనే ప్రజా ఉద్యమాలు బలోపేతం

### కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**తొర్రూర్ అక్షిత ప్రతినిధి....** సిద్ధాంత అవగాహనతోనే ప్రజా ఉద్యమాలు బలోపేతం అవుతాయని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం స్థానిక లయన్స్ భవన్‌లో సీపీఐ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభ సందేశం అందించారు. శిక్షణ తరగతులకు హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి సిద్ధాంతపరమైన అవగాహన, క్రమశిక్షణతో కూడిన రాజకీయ చైతన్యం అవసరమని అన్నారు. పార్టీ నాయకులు సమాజంలోని మారుతున్న పరిస్థితులను అధ్యయనం చేస్తూ ప్రజల పక్షాన ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి నరేంద్ర మోడీ సర్కార్ అయోధ్య రామాలయాన్ని ఎన్నికల కోసం వాడుకొని ఆలయం నిర్మించిన తర్వాత భక్తులు ఇచ్చినటువంటి విలువైనటువంటి కానుకలు డబ్బులు వెండి ఇటికలతో సహా అక్రమంగా ట్రస్ట్ పేరుతోటి కాల్ చేస్తున్న కూడా పట్టించుకోకపోవడం ఇదేనా హిందుత్వం అని ప్రశ్నించారు చివరకు ఆర్టిఏ ఆక్ట్ కింద సమాచారం అడిగినా కూడా ఇవ్వకుండా ప్రభుత్వ పరిధిలో లేదని అది ట్రస్ట్ అని దాంట్లో యూపీ ప్రభుత్వం గానీ కేంద్రం గాని తలదోష బోధని మాట్లాడడం దొంగలకు కొమ్ము కాయడమేనని అన్నారు ప్రజలు గమనించి భక్తులే ఇప్పుడు తిరగబడతా ఉన్నారని తక్షణమే అయోధ్య రామ మందిరంతో సహా కేదార్నాథ్లో కూడా అవినీతి జరిగినట్టు వస్తున్నటువంటి నేపథ్యంలో వీటిపైన విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం తెలుసా గాని కేంద్ర ప్రభుత్వం గానీ యూపీ ప్రభుత్వం గానీ అవినీతి జరిగిన ట్రస్ట్ చైర్మన్ తో సహా సభ్యుల పైన కఠిన చర్యలు తీసుకొని అవినీతి తమను కక్కించకపోతే సిపిఐ దేశవ్యాప్త ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు సిపిఐ పార్టీ పూనుకో పోతా ఉన్నది

అనంతరం వివిధ అంశాలపై రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ‘మార్క్సిజం -- సమకాలీన సమాజంలో దాని ప్రాధాన్యత’ అంశంపై కామ్రేడ్ మధుకర్, ‘తీవ్ర ఆర్థిక సంక్షోభంలో భారతదేశం -- పర్యవసానాలు’ అంశంపై కామ్రేడ్ బీఎస్ఆర్ మోహన్ రెడ్డి, ‘మతం, మతోన్మాదం -- లౌకికవాదం -- కేంద్రంలో అమలవుతున్న హిందుత్వ ఎజెండా’ అంశంపై కామ్రేడ్ ఉమా మహేష్ బోధనలు నిర్వహించి నాయకులకు సమగ్ర అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి విజయ్ సారధి, జిల్లా సహాయ కార్యదర్శిలు బి. అజయ్ సారధి, నల్లు సుధాకర్, రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ మాజీ సభ్యులు తమ్మెరా విశ్వేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మామిడ్ల సాంబా లక్ష్మి, పెరుగు కుమార్, వరిపెల్లి వెంకన్న, చింతకుంట్ల వెంకన్న, రేషపల్లి నవీన్, పాండురంగా చారి, నెల్లూరి నాగేశ్వరావు, తొర్రూర్ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శిలు గణపురం లక్ష్మణ్, పెరబోయిన కిరణ్, జిల్లాలోని వివిధ మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మన్నపల్లి గ్రామం నైస్ ఫౌండేషన్ ద్వారా దత్తత

### గ్రామ అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థ కృషి

### నైస్ సంస్థ పూర్ణచంద్రరావుకి అభినందన తెలిపిన గ్రామ సర్పంచ్ శంకర్



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి** పద్మన్నపల్లి గ్రామం లింగాల మండలం నాగర్ కర్నూల్ జిల్లా నందు నైస్ ఫౌండేషన్ ద్వారా దత్తత గ్రామంగా తీసుకోవడం జరిగింది. శ్రీమతి దుర్గాదేవి ఆర్థిక సహాయంతో ఈ క్రింది కార్యక్రమాలన్నీ నైస్ సంస్థ ద్వారా చేయబడినవి అందులో భాగంగా గతంలో రెండు వాటర్ ట్యాంకులు వీధి దీపాలు సోలార్ ద్వారా ఏర్పాటు చేసిన సంగతి మీకు తెలిసినదే 1.ప్లాస్టిక్ నిషేధం చేయడంలో భాగంగా 300 స్టీల్ వాటర్ బాటిల్ పంపిణీ

2. ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు విద్యలో నాణ్యత రావడానికి బటర్ఫ్లై ఎడ్యుకేషన్ ఫీల్డ్ టాయ్స్ పంపిణీ కార్యక్రమం

3. ఇండోర్ గేమ్స్ కి సంబంధించి క్యారమ్స్ చెస్ వాలీబాల్ షటిల్ మొదలగు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు

4. స్కిప్పింగ్ రూప్స్ రింగ్స్ పంపిణీ

5. గ్రామ పరిశుద్ధత లో భాగంగా ప్రతి ఇంటికి డస్ట్ బిన్ల పంపిణీ వాటిని తీసి వేసే వారికి యూనిఫామ్ షూస్ గ్లౌజులు కూడా పంపిణీ చేయడం జరిగింది

6. అమ్మ దుర్గాదేవి సమక్షంలో మద్యపాన నిషేధ ప్రమాణం చేయడం జరిగింది అందుకోసం ఒక బోర్డు కూడా ఏర్పాటు చేయడం జరిగింది



7. సింగర్ రాజేష్ గారి ఆధ్వర్యంలో గ్రామ ప్రజల్లో చైతన్యం రావడానికి పాటల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది

8. గ్రామంలో అంగన్వాడి పాఠశాలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు కూడా స్కూల్ మెటీరియల్ ఆట వస్తువులు పంపిణీ చేయడం జరిగింది

9. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశం చేత డాక్టర్ పద్మా గారిచే ఆరోగ్యం సంబంధించిన సలహాలు సూచనలు అవగాహన ఇప్పించడం జరిగింది

10. ఈ పండుగ సందర్భంలో పద్మనంపల్లి గ్రామం నందు ఎర్ర పెంట గ్రామ ప్రజలకు కూడా మొత్తం వెయ్యి మందికి ఆరోగ్యకరమైన భోజన సదుపాయం కల్పించడం జరిగింది

11. ఇదంతా గ్రామం ఆదర్శంగా మారుటకు వారిలో ఐకమత్యం పెరుగుటకు మద్యపానం పూర్తిగా నిషేధం చేయుటకు పిల్లల చదువు మెరుగుపరచుటకు ఆరోగ్యం పెంచుటకు ఉపయోగపడుతుందని నైస్ సంస్థ ఉద్దేశం శ్రీ పూర్ణచంద్రరావు గారి చేత ఈ కార్యక్రమాలన్నీ నిర్వహించడం జరిగింది . పూర్ణచందర్రావుకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామ సర్పంచ్ శంకర్. ఉప సర్పంచ్ దేవి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిందు. గ్రామ ప్రజలు వార్డు సభ్యులు. తదితరులు పాల్గొన్నారు

# బాల్యం బరువెత్తుతోంది

**చిన్న వయసులోనే చదువుల ఒత్తిడి**

**చదువుల ఒత్తిడిలో చిత్తవుతున్న పసితనం**

**ఆటలకు దూరం ,పుస్తకాల భారం**

**ఫీజుల పేరుతో డబ్బులను దోచుకుంటున్న పాఠశాలలు**

**నిబంధనలను బేఖాతరు చేసిన పట్టించుకోని విద్యాశాఖ అధికారులు**

**విద్యాశాఖ అధికారుల తీరుపై విద్యార్థి సంఘాల ఆగ్రహం**



**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి** ఈ పోటీ ప్రపంచం లో బాల్యం బంది అయిపోతోంది..స్మార్ట్ యుగం లో కూడా బండెడు పుస్తకాలను భుజాన మోసుకొని తిప్పలు పడుతున్నారు చిన్నారులు..తమ పిల్లల భవిష్యత్తు పై తల్లిదండ్రులు పెంచుకునే ఆశలనే వ్యాపారంగా మలుచుకొని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు అడ్డగోలు పుస్తకాల బరువులను చిన్నారి చేతులకు తగిలిస్తున్నారు ..జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు ధనార్జనే ధ్యేయంగా విద్యను వ్యాపారం చేస్తూ మూడు పుస్తకాలు ఆరు నోట్ బుక్ లుగా వారి ఆదాయాలను పెంచుకుంటున్నారు.. కార్పొరేట్ పేరుతో నిబంధనలకు విరుద్ధంగా తోక పేరులు తగిలించుకొని చదువుల పేరుతో ర్యాంక్ ల ఆశ చూపి విద్యార్థుల వీపు పై మోయలేని భారాన్ని పుస్తకాల రూపం లో మోసేలా చేస్తున్నాయి..నర్సరీ చదివే పసి పిల్లలకు కూడా వేలకు వేల పుస్తకాలను అంటగట్టి ఆటలకు దూరం చేసి చిన్నప్పటి నుండే పసి హృదయాలలో అలజడిని సృష్టిస్తున్నాయి..ప్రైవేట్ పాఠశాలలో చదువుకునే రోజులు పోయి చదువుకొనే రోజులు వచ్చాయి..ర్యాంకులను బట్టి ఫీజులను వసూలు చేసే స్కూల్స్ రోజు రోజు ఎక్కువయ్యాయి..కాంపిటీషన్ పేరుతో చిన్నారుల మనసుల్లో చదువు తప్ప ఆటకు ప్రాధాన్యం లేకుండా చేసేస్తున్నారు..అస్సలు జిల్లాలో ఏ ఒక్క స్కూల్ కు సరైన ఆట స్థలాలు కూడా లేవంటే ప్రైవేట్ విద్యా వ్యవస్థ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు..

**చదువు చిన్నది బరువు పెద్దది**

భూపాలపల్లి లో ఉన్న ప్రైవేట్ పాఠశాలలో చదివే పిల్లలకు ఒక్కో స్కూల్ లో ఒక్కో టైప్ సిరీస్ పుస్తకాలను ఇస్తున్నారు.కేజీలకు కేజీలు బరువు ఉండే పుస్తకాల ను లేత భుజాల తో మోయిస్తున్నారు..నర్సరీ, ఎల్.కే.జీ, యూ.కే.జీ లోనే తెలుగు ,హిందీ,ఇంగ్లీష్,మ్యాథ్స్ అంటూ పిల్లలతో బట్టి పట్టి చదువులు నేర్పిస్తున్నారు..అంత చిన్న వయసులోనే మోయలేని ఒత్తిడిని వారి పై నెట్టేస్తున్నారు. ఏమన్నా అంటే హెవీ కాంపిటీషన్ అంటూ పేరెంట్స్ కు నచ్చజెప్పుతున్నారు..

ఈ చదువులు ఇలానే కొనసాగితే బాల్యం బడిలోనే బంధి అవుతుందని, పిల్లలు ఆటలకు దూరమై ఒత్తిడికి లోనవుతారని విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

**తల్లిదండ్రులపై ఫీజుల భారం**

ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్న అక్కడ చదువే విద్యార్థుల సంఖ్య నానాటికి తగ్గిపోతుంది..గవర్నమెంట్ స్కూల్లో చదివించడం కన్నా ప్రైవేట్ స్కూల్లోనే చదివించడం ఉత్తమమని తల్లిదండ్రులు ఆలోచిస్తున్నారు..దీంతో స్తోమతకు మించి అప్పులు చేసి మరి వేలకు వేలు ఫీజులు కడుతూ తమ పిల్లలను చదివిస్తున్నారు..దీన్ని అదునుగా తీసుకున్న ప్రైవేట్ యాజమాన్యాలు ట్యూషన్ ఫీజ్ తో పాటు, పుస్తకాల పేరు చెప్పి జేబులు గుల్ల చేస్తున్నారు.. ఆ పుస్తకాలు కూడా ఎక్కడపడితే అక్కడ దొరకవు..వారు చెప్పిన చోటే వాటిని తీసుకోవాలి.. కేవలం పాఠశాలలు మొదలైన రెండు నెలలు మాత్రమే కొత్తగా బుక్ స్టాల్స్ వెలుస్తాయి. ఆ బుక్ స్టాల్ లో మాత్రమే ఆయా పాఠశాలల పుస్తకాలు దొరుకుతాయి.. నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలపై పాఠశాలల పేర్లు ,లోగోలు ప్రచురించిన అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు..

**అధికారులు రారు , పర్యవేక్షణ ఉండదు**

భూపాలపల్లి జిల్లాలో ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు అతిక్రమించి విద్యను వ్యాపారం చేస్తున్న విద్యాశాఖ అధికారులు అంటి ముట్టనట్లు వ్యవహరిస్తున్నారు..స్కూల్స్ అన్ని నిబంధనల ప్రకారం నడుస్తున్నాయా, సరైన ఉపాధ్యాయులు ఉన్నారా అనే అంశాల పైన దృష్టి పెట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి..వేలకు వేలు ఫీజులు వసూలు చేసే పాఠశాలలో సరైన పాఠాలు చెప్పే ఉపాధ్యాయులే లేరని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

.ఇప్పటి వరకు జిల్లా విద్యాశాఖ అధికారులు ఎన్ని పాఠశాలలు తిరిగి నిబంధనలు పాటించని ఎన్ని పాఠశాలల పై చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని డిమాండ్ చేస్తూ ఉన్నారు.ప్రైమరీ క్లాస్ విద్యార్థులకు ఒక్కో పాఠశాలలో ఒక్కో రకంగా సిలబస్ ఎందుకు ఉందో, అస్సలు విద్యార్థులకు అంత అంత బరువు పుస్తకాలు ఎందుకో సమాధానం చెప్పాలన్నారు..

వయసుకు మించిన పుస్తకాల బరువును మోస్తున్న చిన్నారులు భవిష్యత్తులో నడుముకి సంబంధించిన ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో జరుగుతున్న పరిణామాల పై దృష్టి పెట్టాలని కోరుతున్నారు...

# రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కమిటీలో చేర్యాల వాసులకు చోటు





**చేర్యాల అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ రవీంద్ర భారతి నందు కొణిజేటి రోశయ్య 93వ జయంతి సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కొండ్లె మల్లికార్జున్ చేతుల మీదుగా మంచాల ఆంజనేయులు ని కల్చరల్ కమిటీ వైస్ చైర్మన్ గా మరియు తాటి పెల్లి ఆంజనేయులు ని పబ్లిక్ రిలేషన్ కమిటీ వైస్ చైర్మన్ గా నియామక పత్రాలు అందజేశారు.ఇందుకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్ కి,కార్యవర్గ సభ్యులు ఐతరత్నాకర్ కి, రాష్ట్ర అసోసియేట్ కార్యవర్గ సభ్యులు తడకలింగమూర్తి కి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తణుకు ఆంజనేయులు కి, కార్యదర్శి హరినాథ్ కి, మరియు జిల్లామాజీ అధ్యక్షులు కాసం నవీన్ కుమార్ లకు వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహాసభ లో పదవులు పొందిన వారిని చేర్యాల పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, కార్యదర్శి ఉప్పల నాగరాజు, కోశాధికారి తేరాల శ్రీనివాస్, పిఆర్ ఓ డాక్టర్ శేరి బాల నారాయణ, ఉపాధ్యక్షులు అయిత రవీందర్ మరియు తదితరులు అభినందించినారు.

# 7వ రోజుకు చేరిన 'కోల్ మైన్స్ అధికారుల సంఘం (సియఃఓఎఐ) రిలే నిరాహార దీక్షలు




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సింగరేణి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ (జిఎ) కార్యాలయం ముందు కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసి యేషన్ (సియ ంఓఎఐ) – సింగరేణి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం తో విజయవంతంగా 7వ రోజుకు (05-07-2026) చేరుకున్నాయి.అధికారుల న్యాయమైన డిమాండ్లైన పే అప్గ్రేడేషన్ మరియు పి.ఆర్.పి (పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే) మా హక్కు అనే నినాదాలతో ఈ నిరసన కార్యక్రమం కొనసాగుతోంది.నేటి 7వ రోజు దీక్షలో జెవిఆర్ ఓసి పి కి చెందిన కింది అధికారులు జి. కళ్యాణ్ రామ్ (ఎస్ ఓ ఎం – జెవిఆర్ ఓసిపి) ,బి. వీరప్రసాద్ (డిప్యూటీ ఎస్ ఈ–జెవిఆర్ ఓసిపి ),కొమ్ము రాజేష్ (డిప్యూటీ మేనేజర్ –జెవిఆర్ ఓసిపి), కె. శ్రీనివాస్ (డబ్ల్యూ ఓ–జెవిఆర్ ఓసిపి ) లు పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ టోర్నమెంటును ప్రారంభించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయి**



**కరీంనగర్ అక్షిత బ్యూరో** కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో విఎన్ఆర్ బ్యాడ్మింటన్ కప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరు క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించారని తద్వారా వారు ఉషారుగా ఉండడమే కాకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపతారని వారు చెప్పారు. ప్రపంచంలో చాలామంది క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా వాటిలో పాల్గొని చక్కటి జీవితాన్ని వారు అనుభవిస్తున్నారని తెలిపారు. ప్రత్యేకంగా యువత క్రీడల పట్ల దృష్టి చారించి ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు.ఎంతో మంది క్రీడల ద్వారా ఉద్యోగాలను సంపాదించారని మరియు ఉత్తమమైన స్థానాలలో స్థిరపడి ఉన్నారని వారు గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం లాగే ఏ సంవత్సరం కూడా విఎన్ఆర్ బ్యాడ్మింటన్ నిర్వహించడం జరుగుతుందని మరియు ప్రతిభ చూపిన వారికి నగదు ప్రోత్సాహకాలను అందించడం జరుగుతుందని వారు చెప్పారు.అదేవిధంగా ప్రపంచ బ్యాడ్మింటన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ ని కట్ చేసి క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలిపి క్రీడా స్ఫూర్తిని పరిరక్షించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి గుంటపల్లి స్వామి, మాస్టర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రెటరీ బాబు , శంకర్, రాజిరెడ్డి , శంకర్ , రమేష్ , శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, నరేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే సొంత ఇల్లుకు సాకారం



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ తోనే సొంత ఇల్లు నిర్మాణానికి సాకారం జరుగుతుందని జనగామ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం చేర్యాల మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ వార్డులో నర్ర రమేష్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ ఏ ప్రభుత్వ హయాంలో సొంత ఇల్లు నిర్మాణ సహకారం జరగలేదని అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న నర్ర రజిత రమేష్ దంపతులకు నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తండా సంస్కృతిని తలపై ఎత్తుకున్న తాసిల్దార్

## గారకుంట తండ బొడ్రాయి ఉత్సవాల్లో బోనమెత్తిన గరిడేపల్లి తాసిల్దార్ స్రవంతి





**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి** గరిడేపల్లి మండల కేంద్రంలో గారకుంట తండా లో బొడ్రాయి/బోనాల ఉత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయి . ఈ ప్రాంత సాంప్రదాయం ప్రకారం, పండుగ సందర్భంగా మండల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక మహిళలు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. ఈ పండుగ ముగింపు వేడుకల్లో భాగంగా స్థానిక గరిడేపల్లి తహశీల్దార్. శ్రవంతి గారకుంట తండాను సందర్శించి, సాంప్రదాయబద్ధంగా తలపై బోనం ఎత్తుకుని నడిచారు.మండల ఉన్నతాధికారి స్వయంగా పల్లె సంస్కృతిని గౌరవిస్తూ ఉత్సవాల్లో పాల్గొనడంపై గారకుంట తండా గిరిజనులు మరియు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు తహశీల్దార్ శ్రవంతి తో పాటు, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.గారకుంట తండాకు చెందిన మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి, లంబాడీ నృత్యాలతో, ఎమ్మార్వో మరియు ఇతర అధికారులకు ఘన స్వాగతం పలికారు.బోనాల సమర్పణ గ్రామం సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ బొడ్రాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యంగా బోనాలను సమర్పించారు.తెలంగాణ పల్లె సంస్కృతికి అద్దం పట్టేలా సాగిన ఈ బొడ్రాయి మహోత్సవ వేడుకలు గారకుంట తండాలో పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి కార్యక్రమంలో. గ్రామ సర్పంచ్ అరుణ రమేష్. మీసాల సైదా.మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నీలా హేమ్లా నాయక్. సందీప్ నాయక్ సైదా సుమన్ నరేందర్ నాయక్ బాలు నాయక్ కరుణాకర్ సుధాకర్ వీరేందర్ గ్రామ మహిళలు యువకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# కాళేశ్వరం వైఫల్యంపై కేటీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

## తలకిందులుగా తపస్సు చేసిన మరో 10 ఏళ్లు ప్రజలు మిమ్మల్ని నమ్మారు

## ప్రజాధనాన్ని వృథా చేసిన బాధ్యత నుంచి బి ఆర్ ఎస్ నేతలు తప్పించుకోలేరు

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తీరుపై వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మండిపడ్డారు . కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలు, ప్రాజెక్టు వైఫల్యం, రాష్ట్ర ఖజానాపై పడిన భారీ భారం వంటి అంశాలపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మాజీ ముఖ్యమంత్రికి ఉందని పేర్కొన్నారు.

ప్రజల సొమ్ముతో నిర్మించిన అతిపెద్ద ప్రాజెక్టు విషయంలో జరిగిన తప్పిదాలపై కనీస పశ్చాత్తాపం కూడా లేకుండా వ్యవహరించడం బాధాకరమని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన, అమలు, నిర్వహణలో చోటుచేసుకున్న లోపాలకు బాధ్యత వహిస్తూ ముందుగా తెలంగాణ ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం ప్రాజెక్టును సందర్శించడం ద్వారా ప్రజలు జరిగిన నష్టాన్ని మర్చిపోతారని భావించడం అవాస్తవమన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని, ఆ ప్రభావాన్ని తెలంగాణ ప్రజలు ఇప్పటికీ అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. అప్పుల భారం, ఆర్థిక అవ్యవస్థ, అభివృద్ధి పేరుతో జరిగిన వ్యయ విధానాల కారణంగా రాష్ట్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ప్రజలు మరచిపోలేదన్నారు.

ప్రస్తుత ప్రభుత్వం పారదర్శకత, బాధ్యతాయుత పాలనతో రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తోందని, గత పాలనకు, నేటి పాలనకు మధ్య ఉన్న తేడాను తెలంగాణ ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలను మరోసారి భావోద్వేగాలతో లేదా ప్రచారంతో మభ్యపెట్టే ప్రయత్నాలు విజయవంతం కావని, తెలంగాణ ప్రజలు వాస్తవాలను అర్థం చేసుకునే స్థాయిలో ఉన్నారని అన్నారు.

# సత్తుపల్లి ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

## ఏరియా ఉద్యోగుల సమస్యలపై చర్చించిన ఐఎన్టీయూసీ



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం స్ట్రక్చర్ సమావేశం జి.ఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించారు.సత్తుపల్లి ఏరియా పరిధిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏరియా అధికారులతో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో ఐ.ఎన్.టి.యూ.సీ నాయకులు కోరారు.స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో పలు అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా సత్తుపల్లి జి.ఎం కార్యాలయంలో పర్సనల్ డిపార్ట్మెంట్ , ఫైనాన్స్ డిపార్ట్మెంట్ కి ఏర్పాటు , ఉద్యోగుల నివసించే కాలనీలో కమ్యూనిటీ హాల్ ఏసి లు ఏర్పాటు , ఇండోర్ స్టేడియం ప్రారంభించాలని , చిల్డ్రన్ పార్క్ , కాంపౌండ్ వాల్ ఎత్తు పెంపు మరియు చుట్టు లైటింగ్ ఏర్పాటు చేయాలని , డిస్పెన్సరీలో మౌలిక వత్తులు మెరుగుపరుస్తూ ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని , ఐ.ఈ.డి స్టడీ ప్రకారం సత్తుపల్లి ఏరియా లో మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్లు సర్దుబాటు చేయాలని కోరారు. అదేవిధంగా గతంలో జరిగే స్ట్రక్చర్ మీటింగ్ అంశాలపై చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ప్రాతినిధ్య సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కృషి చేస్తుందని , ఇప్పటివరకు ఏ విధంగా ఉత్పత్తి లక్ష్యసాధనలో సహకరించారో ఇకముందు కూడా సహకరించి సంస్థ పురోఅభివృద్ధిలో తోడ్పడాలని జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు బొల్లం శ్రీనివాస్ ( ఎస్ ఓ టు జి.ఎం ) , ప్రహ్లాద్ ( ప్రాజెక్ట్ ఆఫీసర్ , జే.వి.ఆర్ ఓసి ) , సునీల్ వర్మ ( ప్రాజెక్ట్ ఆఫీసర్ , కిష్టారం ఓసి ) , శ్రీనివాస్ రావు ( ప్రాజెక్ట్ ఇంజినీర్ ) , సోమశేఖర్ ( ఏరియా ఇంజనీర్ ) , తిరుపతి ( పర్సనల్ ఆఫీసర్ ) , సురేష్ ( డీజీఎం , జే.వి.ఆర్ సి.హెచ్.పి ) , ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు , సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు , సంక్షేమ అధికారులు కావ్య , శ్రీనివాస్ ఇతర డిపార్ట్మెంట్ల అధికారులు , ఐఎన్టీయూసీ ప్రాతినిధ్య సంఘం నాయకులు క్రాంతి కుమార్ , కోటేశ్వరరావు , నాగ ప్రకాష్ పాల్గొన్నారు.

# సామాజిక సేవ విద్యాభివృద్ధి రంగాల్లో విశిష్ట సేవలకు కోటపాటి రుక్మారావుకు స్తంభాద్రి స్ఫూర్తి పురస్కారం--2026



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** లలిత కళా సమాఖ్య మొగిలి ఎంటర్టైన్మెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో సామాజిక సేవ విద్యాభివృద్ధి ప్రభుత్వ సేవా రంగాల్లో విశిష్ట సేవలు అందించినందుకు ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ బాలుర హాస్టల్--బి ఖమ్మం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ (గ్రేడ్--×) కోటపాటి రుక్మారావుకు ప్రతిష్ఠాత్మకమైన స్తంభాద్రి స్ఫూర్తి పురస్కారం--2026 ను ఘనంగా ప్రదానం చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం విద్యాభివృద్ధి సామాజిక సేవా కార్యక్రమాల్లో కోటపాటి రుక్మారావు అందిస్తున్న సేవలు సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు.

అవార్డు స్వీకరించిన అనంతరం కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ ఈ గౌరవం తనకు లభించిన గొప్ప గుర్తింపని అదే సమయంలో సమాజం పట్ల మరింత బాధ్యతను పెంచిందని అన్నారు.ఈ పురస్కారానికి తనను ఎంపిక చేసిన లలిత కళా సమాఖ్య మరియు మొగిలి ఎంటర్టైన్మెంట్స్ నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సంక్షేమం విద్యాభివృద్ధి మరియు సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత నిబద్ధతతో సేవలందిస్తానని పేర్కొన్నారు. అనంతరం అవార్డు వచ్చిన సందర్భంగా హాస్టల్ విద్యార్థులు ఘనంగా అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సాహితీవేత్తలు కళాకారులు సామాజికవేత్తలు ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు.